

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 92 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 03, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఇండ్ల కూల్చివేత ఎవరి పాపం !

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



వెలుగుమట్ల ప్రజల వేదన �    ఐ
రోధనగా మారింది

సంధి చూసి పేదల ఇండ్లను గండి కొట్టారు

పేదల ఇండ్లను కూల్చివేసి పగ సాధిస్తున్నారు

కూల్చే ముందు లేని
సోయి కూల్చాక వస్తుంది

పేదలను కంటతడి పెట్టించి
పెగ్గలు మాట్లాడుతున్నారు

కోర్టు ఆర్డర్ అనడానికి సిగ్గు శరం ఉండాలి

ఇందిరమ్మ సామ్రాజ్యంలో
ఇల్లు కూల్చడం ఏంది

ప్రజా వ్యతిరేకతను పట్టించుకోని ప్రభుత్వం

అకారణంగా కూల్చేయడమేంది అర్హులకు
ఇల్లు కట్టిస్తామన్నడమేంది

మంత్రి మాటల్లో పొగరుబోతు తనం

విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం
చెప్పలేక ముఖం చాటేస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :**

తెలంగాణ రాష్ట్రంలో పేదలపై ప్రభుత్వం పగ తీర్చుకోవడం పరాకాష్టకు చేరిందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు. వెలుగుమట్ల ప్రాంతంలో ప్రభుత్వం అన్యాయంగా కూలగొడుతున్న పేదల ఇండ్లను చూసి విధి నిర్వహణలో ఉన్న ఎస్సై కంటతడి పెట్టడం ఎంతో గమనించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని తీవ్రంగా మందలించారు. ఔటర్ రింగ్ రోడ్డు కలెక్టర్ కార్యాలయ భవనము వెలుగుమట్ల ప్రాంతానికి సమీపముగా ఉంటుందనే నెపంతో రెవెన్యూ అధికారులు కోర్టు ఉత్తర్వులను అమలు పరచామని వెలుగుమట్ల ప్రజలకు తెలియజేస్తున్నప్పటికీ

- మిగతా 2లో..



## రూ. 600ల కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి హైడ్రా రక్షణ

గంధంగూడలో 6.30 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న హైడ్రా

ఐటీ కారిడార్ సమీపంలో రూ.600 కోట్ల విలువైన భూమి రక్షణ

జలమండలికి కేటాయించిన స్థలంలో షెడ్ల తొలగింపు

ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసిన అధికారులు

సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం గతంలోనే స్థల కేటాయింపు




6

## ఎల్బీనగర్ ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం

డీసీఎంను ఢీకొట్టడంతో మంటలు

మద్యం మత్తులో కారును అతివేగంగా నడిపిన యువకులు

ముందు వెళుతున్న డీసీఎంను ఢీకొట్టి డివైడర్ ను తాకిన కారు

కారు పూర్తిగా దగ్ధం.. ప్రమాదం నుంచి బయటపడ్డ యువకులు



2

## ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం

2

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం

ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ

సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం

తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత



2



## 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా: రేవంత్ రెడ్డి

రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యల పైనే గళమెత్తానన్న ముఖ్యమంత్రి

తన మీద కేసులు పెట్టారని, కోర్టుకు వెళ్లారని గుర్తు చేసుకున్న రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యమని వ్యాఖ్య

5

# ఎల్బీనగర్ ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం

**డీసీఎంను ఢీకొట్టడంతో మంటలు**
**మద్యం మత్తులో కారును అతివేగంగా నడిపిన యువకులు**
**ముందు వెళుతున్న డీసీఎంను ఢీకొట్టి డివైడర్ ను తాకిన కారు**
**కారు పూర్తిగా దగ్ధం.. ప్రమాదం నుంచి బయటపడ్డ యువకులు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ పై ఈ రోజు తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు మితిమీరిన వేగంతో కారును నడుపుతూ, అదుపుతప్పి ముందు వెళ్తున్న డీసీఎం వ్యాన్ ను ఢీకొట్టారు. ఈ ధాటికి కారు ఫ్లైఓవర్ డివైడర్‌ను తాకడంతో నిప్పురవ్వలు చెలరేగి కారు మొత్తం మంటల్లో చిక్కుకుంది. ప్రమాద తీవ్రతకు కారు ఇంజిన్ భాగంలో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేలోపే కారు పూర్తిగా కాలిపోయింది. అదృష్టవశాత్తూ కారులోని యువకులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నప్పటికీ తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనతో ఫ్లైఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మద్యం మత్తులో కారును మితిమీరిన వేగంతో నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం

**ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!**
**తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ**
**సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం**
**ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం**
**తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల వరకు (ఎంఏఎం సీజన్... మార్చి-ఏప్రిల్-మే) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు పొరుగున ఉన్న తమిళనాడులోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అక్కడ కూడా మార్చి నుంచి మే వరకు మూడు నెలల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నాయి. అయితే, కోమరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పశ్చిమ కనుమల ప్రాంతాల్లోని జిల్లాల్లో మాత్రం రాబోయే రెండు నుంచి ఐదు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది స్థానికులకు కాస్త ఉపశమనం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం పొడి వాతావరణంతో పాటు, చెన్నై వంటి నగరాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కనిపించే అవకాశం ఉంది.

# ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం

**ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**సుప్రీం లీడర్ ఖమేనీ హత్య నేపథ్యంలో ఇరాన్ ప్రతిదాడులు**
**అల్లకల్లోలంగా మారిన పశ్చిమాసియా**
**24 గంటల హెల్ప్ లైన్ నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ ప్రతిదాడులు చేపట్టింది. దీంతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. అమెరికాతో చర్చల ప్రసక్తి లేదని, ఈ యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, ఇజ్రాయెల్ అధికార కాంక్ష కారణంగా ఇది ప్రారంభమైందని ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో చర్చలకు తాము సుముఖంగా లేమని ఇరాన్ స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. పశ్చిమాసియా దేశాల్లోని తెలంగాణ పౌరుల సహాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దీనిని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విదేశాంగ శాఖ, సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో తెలంగాణ భవన్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. ఆయా దేశాల్లోని పౌరులకు ఇబ్బందికర పరిస్థితి తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కోరారు. 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లను అధికారులు తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్లు ఇవే - 871999044, 9958322143, 9910014749, 9643723157.

# ఇండ్ల "కూల్చివేత" ఎవరి పాపం

మొదటి పేజీ తరువాయి



సువిశాలమైన ప్రాంతాన్ని అధీనంలోనికి తీసుకోవడం కోసం రాత్రికి రాత్రి ఇండ్లనన్నిటిని నేలమట్టం కూల్చివేయడం ఎవరు చేసిన పనో స్థానిక మంత్రులు చెప్పాల్సి ఉందన్నారు.సుమారుగా 15 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న పేద ప్రజలకు వాళ్లు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లతో పాటు కరెంటు బిల్లులు నల్ల బిల్లులు వీధి లైట్లు రోడ్ల నిర్మాణాలు అన్ని సౌకర్యాలను ప్రభుత్వాలు అధికారికంగా మంజూరు చేయగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మంత్రులు ఇంటి ఇంటికి తిరిగి ఓట్లు అడుక్కోని గెలిచారని స్థానికులు తెలుపుతున్నారన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన పేదలకు అర్హులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేయడం తెలంగాణ రాష్ట్రం అంతా గమనించిందన్నారు.మట్టుకైతే ఇండ్లను కూల్చివేయాల్సిన దుర్మార్గపు ప్రక్రియను చేపట్టడానికి కారణాలు ఏమై ఉంటాయన్న సంగతి మాత్రం ఎవ్వరు ఎక్కడ ప్రస్తావించడం లేదన్నారు.స్థానికులు స్పందిస్తున్న వివరాలు ఆధారంగా ఇండ్లు కోల్పోయిన బాధితులు రోదనతో తెలియజేస్తున్న వివరాలను పరిశీలిస్తుండగా కేవలం చుట్టుపక్కల మంత్రుల ఆస్తులు ఉన్నాయని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవడానికి అడ్డుగా వెలుగుమట్ల పేదల ఇండ్లు అడ్డుగా ఉంటున్నాయని వాటి వల్ల వ్యాపారానికి అడ్డంకులు వస్తున్నాయనే ప్రధాన నెపంతో ఇండ్లను కూల్చివేశారని బాధితులు లబోదిబోమని మొత్తుకుంటున్నారన్నారు. ఆచార్య కోదండరాం నేరుగా సీఎంకు లేక రాయడం చర్చనీయాంశంగా మారిందని సిపిఎం పార్టీ ప్రధాన నాయకులు రాఘవులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తూ కేంద్రంలో బుల్డోజర్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పేదల ఇల్లు కూల్చడమేంటంటూ సీఎంకు లేఖ రాయడం ప్రధాన చర్చగా మారిందని గుర్తు చేశారు.ఈ విధంగా వేగుమట్ల ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల దినదినానికి సానుభూతి పెరుగుతూ ప్రజా ఉద్యమాలు, ఉద్యమ సంఘాల ఉద్యమాలు ప్రతిపక్షాల ఉద్యమాలు క్షేత్రస్థాయిలో పెరిగిపోతున్నాయని అవన్నీ కేవలం వెలుగుమట్ల ప్రజల రక్షణ కోసమేనన్న సంగతిని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పేద ప్రజలను హొక్కున చేర్చుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే కచ్చితంగా ఇండ్లు కోల్పోయిన పేదలకు అదే స్థానంలో ఇండ్లు నిర్మించి సహాయపడతామని హామీ ఇవ్వడం ఇల్లు కోల్పోయిన బాధితులకు పెద్ద అండగా లభించిందన్నారు.చిన్న చిన్న పిల్లలను మొదలుకొని మహిళలను పేదవాళ్లను వృద్ధులను చూడకుండా రెవెన్యూ అధికారుల వికృత చేష్టలు ప్రభుత్వాన్ని బజారునకీర్చిందన్నారు.మంత్రులే కావాలని చేయించి మాట మారుస్తున్నారని వెలుగుమట్ల ప్రజల ఉసురు ఊరికే పోదన్నారు.మంత్రులకు వ్యాపారాలు చేసుకోవడానికి పేదల ఇండ్లు కూల్చివేస్తే తప్ప అవకాశం లభించేలా లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఖమ్మం ప్రాంతంలో ఆర్థికంగా స్థిరపడ్డ ప్రతి ఒక్కరూ వెలుగుమట్ల ప్రజలను ఉన్న పాటుగా ఆదుకోవాలని ఆహార పదార్థాలు మొదలుకొని పునరావసకేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి సంబంధం లేకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రజలందరినీ దరి చేర్చాలని పిలుపునిచ్చారు.స్థానిక కలెక్టర్ కార్యాలయ యంత్రాంగం పేదల గృహాలను కూల్చి వేసే ముందు ముందస్తు సమాచారంగా ఖాళీ చేయించే సమాచారాన్ని చేరవేయాల్సింది పోయి మధ్య రాత్రి వేళ అధికారుల సహకారంతో పోలీసుల సహకారంతో స్ట్రైకింగ్ ఫోర్స్ సహకారంతో పేదల ఇండ్లను నేలమట్టం చేయడం ఎంతో కలచివేసిందన్నారు.దేశవ్యాప్తంగా పేదల హక్కుల కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి వెలుగుమట్ల విషయం ఎందుకు తెలియజేయడం లేదంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.న్యాయస్థానం ఉత్తర్వులు ఇంత కఠినంగా పాటించాల్సిన అవసరం ఏమొచ్చిందో మంత్రులు జవాబు చెప్పండి అంటూ నిలదీశారు.ఇంతటి దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజలను రక్షిస్తాం ప్రజలకు మేలు చేస్తాం అని రాజకీయ మాటలు మాట్లాడడం ఇకనైనా మానండి అంటూ ఖమ్మం మంత్రులను హెచ్చరించారు.ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలుస్తుంది గానీ చెప్పా పెట్టకుండా పేదల ఇండ్లను కూల్చడమేందంటూ సూటిగా అడిగారు.కూల్చివేయబడిన ఇండ్లన్నీ పేదవాళ్లకే చెందినవి అయినప్పుడు అర్హులైన లబ్ధిదారులకు సహాయపడతామని ప్రభుత్వ పెద్దలు మాట్లాడడం బహుళ వికారంగా ఉందన్నారు.ఇంత జరుగుతున్నప్పటికిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు.పేదల పట్ల ప్రేమ కనపరుస్తామని కల్లిబొల్లి మాటలు చెబుతున్నా మంత్రులు పేదల జీవితాలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నారో వెలుగుమట్ల ఘటన వెలుగు చూపిస్తుందన్నారు.న్యాయస్థానం ఇచ్చిన తీర్పును మంత్రులు పత్రికా సమావేశంలో ఎందుకు విడుదల చేస్తలేరని నిలదీశారు.ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయకుండా అకారణంగా ఇండ్లు కూల్చివేయడమే కాకుండా మొద్దుబారినతనంతో ఘాటు మాటలు మాట్లాడుతున్న మంత్రుల ఆత్మగౌరవ విలువలు ఎన్నికల ముందు ఒకలా అధికార పదవులు వచ్చాక మరోకలా మారిపోయాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెండు సంవత్సరాల పైన ప్రభుత్వంలో అధికారికంగా చేపట్టిన కాంట్రాక్టుల వివరాలపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజలందరూ ఒక్కసారిగా వెలుగుమట్ల ప్రాంతంలో జరిగిన పేదల ఇండ్ల కూల్చివేతను చూసి వేదన పడుతున్నారన్నారు.ఇదే సందర్భంలో తెలంగాణ ప్రజల మనసును ఇట్టి సమస్యపై నుండి దారిమళ్లించడానికి తెలంగాణ విద్యా కమిషన్ నివేదికను తెరపైకి తీసుకువచ్చి ఇష్యూ డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా మందలించారు.తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి రంగంలోనికి దిగి ఖమ్మం మంత్రుల చాతకానితనానికి ముగింపు పలుకుతూ ఇల్లు కోల్పోయిన పేదలను ఉన్న పాటుగా ఆదుకొని పెద్దమనుసు చాటుకోవాలని కోరారు.లేనియెడల పేద ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాడాలాడుతుందనే నిందను ఇప్పటితోపాటు కలకాలం మోయాల్సి వస్తుందని దానివల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వంపై తీరని భారం పడుతుందన్న సంగతిని గుర్తించాలన్నారు.ఇల్లు నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి 50 లక్షల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.కుల సంఘాలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు రాజకీయ పార్టీలు తక్షణమే వెలుగుమట్ల ప్రజలను ఆదుకునే ప్రయత్నాలు చేయాలని పిలుపునిచ్చారు.పేదల కన్నీటిని చూసి కంటతడి పెట్టిన ఎస్పై మనస్తత్వాన్ని చూసి తెలంగాణ ప్రజలందరూ అభినందిస్తున్నారని తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లో వెలుగుమట్ల సంఘటన పట్ల సోషల్ మీడియా కేబుల్ మీడియాలో ఎంతో క్రియాశీలక పాత్రను పోషిస్తూ నిజాయితీతో కూడిన సమాచారాన్ని సందేశాలను తెలంగాణ సమాజానికి తెలియజేస్తుందని అభినందించారు.ఇలాంటి సంఘటనలు రానున్నకాలంలో పునరావృతం కాకుండా ఉద్యమ సంఘాలన్నీ ఐక్య స్వరంతో ముందుకు నడుస్తూ ఉద్యమాన్ని కేంద్ర బిందువుగా ఎంచుకొని పోరాటాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.పేదల ఇండ్లను కూల్చివేసిన పాపం ఎవరిదైనను అది ఊరికే పోదని పదింతల రెట్టింపు మూల్యాన్ని అనుభవించాల్సి వస్తుందని సంగతిని మర్చిపోవద్దన్నారు.

# హైడ్రా ఇళ్ల కూల్చివేతపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం

**హైడ్రా పేదల ఇళ్ళను కూల్చుతోందని విమర్శలు**
**పెద్దల ఇళ్లు హైడ్రాకు కనిపించడం లేదని ఆరోపణ**
**బాన్సువాడలో హిందూ యువకులను అరెస్టు చేశారన్న బండి సంజయ్**
**హిందువులు ఇప్పటికైనా ఉద్యమించాలని పిలుపు**
**ఇంకా ఎన్నాళ్ళు ఈ దాడులు భరిస్తారని ప్రశ్నించిన బండి సంజయ్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నగరంలో హైడ్రా పేదల ఇళ్ళను కూల్చుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రధాని ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇళ్లను నిర్మిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కూల్చివేత ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. హైడ్రాకు పెద్దవాళ్ల ఇళు కనిపించడం లేదని ఆరోపించారు. కేవలం పేదల ఇళ్లు మాత్రమే కూల్చుతున్నారని అన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ, బఫర్ జోన్‌లో, ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఎన్ని ఇళ్లను కూల్చివేశారో లెక్కలు తీయడానికి సిద్ధమా అని సవాల్ చేశారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలో భూదాన్ పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సమాజం జాగృతం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హిందువులు రోడ్ల మీదకు వచ్చి కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల మెడలు వంచాల్సిందేనని అన్నారు. ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి దాడులను భరిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బొట్టు పెట్టుకుని దేవుడిని మొక్కడంతో సరిపోదని అన్నారు. దేవాలయాలపై దాడులు జరిగినప్పుడు స్పందించని వాడు హిందువే కాదని బండి సంజయ్ అన్నారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి చేసినా, మరే గుడిపై దాడి చేసినా స్పందించేది బజరంగ్ దళ్, హిందూవాహిని, హిందూ సంస్థలు, బీజేపీ మాత్రమే అన్నారు. కానీ సామాన్య హిందూ సమాజం ఇలాంటి దాడులను ఖండించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాన్సువాడలో అమాయకులైన హిందూ యువకులను అరెస్టు చేసి జైల్లో పెడితే వారి కుటుంబాలు కన్నీళ్లు పెడుతున్నాయని అన్నారు. చాంద్రాయణగుట్టలో చారిత్రాత్మక హనుమాన్ దేవాలయంపై దాడి జరిగితే కూడా హిందువులు బయటకు రావడం లేదని అన్నారు. ఇదేం పద్ధతి... హిందూ సమాజం ఇలాంటి దాడులను ఇంకా ఎన్నాళ్లు భరిస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని అన్నారు. తాను ఇతర ప్రార్థనాలయాల గురించి మాట్లాడటం లేదని, కానీ హిందువుగా తమ దేవాలయంపై దాడి జరుగుతుంటే ప్రశ్నిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని హిందూ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారి అర్థం చేసుకోవాలని, దేవాలయాలపై దాడులు జరుగుతుంటే స్పందించాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అన్ని పార్టీల జెండాలు పక్కన పెట్టి కేవలం కాషాయ జెండాను పట్టుకుని కొట్లాడుదామని పిలుపునిచ్చారు. బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని అన్నారు.

# 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా: రేవంత్ రెడ్డి

**రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యల పైనే గళమెత్తానన్న ముఖ్యమంత్రి**
**తన మీద కేసులు పెట్టారని, కోర్టుకు వెళ్లారని గుర్తు చేసుకున్న రేవంత్ రెడ్డి**
**రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యమని వ్యాఖ్య**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తాను 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిల తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తానని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పైరవీలు చేయలేదని తెలిపారు. తన మీద అనేక కేసులు పెట్టారని, కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కూడా అదేనని అన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, రాహుల్ గాంధీ అనేక సమస్యలపై పోరాటం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ నాగవర ప్రసాద్ సంచలనం

**సీఎం, డిప్యూటీ సీఎం, మీడియా సంస్థలపై ఫిర్యాదు పోలీసు శాఖలో కలకలం, రాజకీయంగా హాట్ టాపిక్**

**ఆంధ్ర ప్రదేశ్ జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, పోలీసు శాఖలో ప్రస్తుతం ఒక సంచలన ఘటన చర్చనీయాంశంగా మారింది. సర్వీసులో ఉన్న డీఎస్పీ స్థాయి అధికారి నాగవరప్రసాద్, ఏకంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ప్రముఖ మీడియా సంస్థలపై ఫిర్యాదు చేయడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. తిరుమల లడ్డూ అంశంపై "మానసిక వేదన చెంది" ఫిర్యాదు చేశానని ఆయన చెబుతున్నారు. అయితే, ఈ ఫిర్యాదు పోలీసు సర్వీస్ రూల్స్ ప్రకారం తీవ్రమైన 'మిస్‌కండక్ట్' కిందకు వస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా డీఎస్పీ నాగవరప్రసాద్ భవిష్యత్తు మరియు తదుపరి పరిణామాలను పరిశీలిస్తే: 1. క్రమశిక్షణా చర్యలు (డిస్కప్లైనరీ యాక్షన్): పోలీసు సర్వీస్ రూల్స్ ప్రకారం, సర్వీసులో ఉన్న అధికారులు ప్రభుత్వ విధానాలు లేదా ఉన్నతాధికారులపై బహిరంగంగా విమర్శలు చేయడం లేదా ఫిర్యాదులు చేయడం 'మిస్‌కండక్ట్' కిందకు వస్తుంది. ఆయన ఇప్పటికే మెడికల్ లీవ్‌లో ఉన్నారని తెలుస్తోంది. నిబంధనల ఉల్లంఘన కింద సస్పెన్షన్ వేటు పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 2. విచారణ మరియు చార్జ్ షీట్: ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంటే, ఆయనపై శాఖాపరమైన విచారణ (డిపార్ట్‌మెంటల్ ఇన్‌క్వైరీ) చేపట్టవచ్చు. గతంలో ఇలాంటి సంఘటనల్లో కొందరు అధికారులు దీర్ఘకాలం పోస్టింగ్ లేకుండా ఉండటం లేదా విచారణ ఎదుర్కోవడం జరిగింది. 3. లీగల్ బ్యాటిల్: ప్రభుత్వం చర్యలు తీసుకుంటే, ఆయన కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ అత్యున్నత వ్యక్తులపై ఫిర్యాదు చేయడం చట్టపరంగా, సర్వీస్ రూల్స్ పరంగా చాలా క్లిష్టమైన విషయం. 4. రాజకీయ పరిణామాలు: ప్రస్తుతం చాలా మంది ఐపీఎస్ అధికారులు, సీఐలు, ఎస్సైలు వేచి చూసే ధోరణిలో (వీఆర్ / సస్పెన్షన్) ఉన్నారు. డీఎస్పీ స్థాయి అధికారి ఇలాంటి అడుగు వేయడం పోలీసు శాఖలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. కూటమి ప్రభుత్వం దీన్ని వ్యక్తిగత ఫిర్యాదుగా కాకుండా సర్వీస్ నిబంధనల ఉల్లంఘనగా పరిగణించవచ్చు. రాబోయే రోజుల్లో షోకాజ్ నోటీసులు లేదా ఇతర చర్యలు జరగవచ్చు. ప్రస్తుతం పోస్టింగ్ లేకుండా / సస్పెన్షన్‌లో ఉన్న ప్రధాన ఐపీఎస్ అధికారులు: పి. సీతారామాంజనేయులు: గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ బాధ్యతలు, ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. కొల్లి రఘురామిరెడ్డి: గతంలో సీఐడీ బాధ్యతలు. సంజయ్: గతంలో ఏపీ సీఐడీ చీఫ్. కాంతి రాణా టాటా: విజయవాడ మాజీ సీపీ. విశాల్ గున్ని: గతంలో కీలక బాధ్యతలు. వీరితో పాటు దాదాపు 16 మందికి పైగా ఐపీఎస్ అధికారులు పోస్టింగ్ లేకుండా డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 300 మందికి పైగా సీఐలు, ఎస్సైలు వీఆర్‌లో ఉండి, రోజూ సంతకం మాత్రమే చేస్తున్నారు. ఎటువంటి యాక్టివ్ డ్యూటీలు కేటాయించలేదు. ఈ ఘటన పోలీసు శాఖలో నిబంధనలు, అధికారుల బాధ్యతలు మరియు రాజకీయ ఒత్తిళ్ల మధ్య సమతుల్యతపై తీవ్ర చర్చకు దారితీస్తోంది.



# కాకతీయ యూత్ క్లబ్ ఆటస్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి





**గౌరవ అధ్యక్షులు గడ్డం నాగార్జున**

**మహబూబాబాద్, 02 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కాకతీయ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు ఈరోజు (02-03-2026) మహబూబాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాకతీయ యూత్ గౌరవ అధ్యక్షులు గడ్డం నాగార్జున, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగొప్పుల హరీష్ మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. 1976 సంవత్సరంలో గ్రామంలోని సుమారు 200 మంది యువకులు కలిసి కాకతీయ యూత్ క్లబ్‌ను స్థాపించగా, అనంతరం 1989లో (రిజిస్ట్రేషన్ నం. 1070/1989) అధికారికంగా నమోదు చేసుకున్నామని తెలిపారు. క్లబ్ కార్యకలాపాల కోసం సర్వే నం. 323లో, ఇల్లు నం. 2-68/6 గల 39 గుంటల స్థలాన్ని పాల్వాయి రాగోత్తం రెడ్డి తండ్రి ధర్మారెడ్డి గారు మంగలి నారాయణ వద్ద కొనుగోలు చేసి క్లబ్‌కు ఆటస్థలం నిమిత్తం దానం చేసినట్లు పేర్కొన్నారు. 1976 నుంచి ఇప్పటివరకు ఆ భూమి పట్టా, పహాణి రికార్డుల్లో క్లబ్ పేరుతోనే ఉండి, ఆటస్థలంగా వినియోగించుకుంటూ గ్రామపంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నామని తెలిపారు. అయితే, 24-02-2026న జల్లే యాకాంబరం, జల్లే రవీందర్, జల్లే విజేందర్, జల్లే అనీల్ (అందరూ కాట్రపల్లి గ్రామానికి చెందినవారు) కలిసి ఆ స్థలాన్ని కబ్జా చేసి పిల్లర్ బొందలు తీయడం ప్రారంభించారని ఆరోపించారు. ఆటస్థలంలో నిర్మాణ పనులు ఆపాలని చెప్పినప్పటికీ, "మా కుల సంఘం ఫంక్షన్ హాల్ నిర్మిస్తాం" అంటూ ముందుకు సాగారని తెలిపారు. ఇంకా, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ పేరుతో స్థలాన్ని పూర్తిగా ఆక్రమించారని, విగ్రహాన్ని తాళ్లతో కట్టి తీసుకువచ్చి మోకాళ్ల లోతులో పాతిపెట్టడం ద్వారా అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, ఎస్సీ కాలనీ మహిళలను తమపైకి ప్రేరేపించి దాడికి యత్నించారని, యూత్ సభ్యులు మొరం పోస్తుండగా అడ్డుకుని గొడవకు దిగారని ఆరోపించారు. కాబట్టి, తమ క్లబ్‌కు చట్టబద్ధంగా ఉన్న ఆటస్థలాన్ని వెంటనే స్వాధీనం పరచి, కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నల్లగొప్పుల రాజేష్, కట్ట యాకయ్య, గంగాపురం రవి, ఎదురబోయిన శ్రీకాంత్, నల్లగొప్పుల నారాయణ, బూర సురేష్, మదిపెద్ది రాజేష్, శీలం మహేష్, బేతు సురేందర్, మారుగొని రాజేష్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత హోలీ ఉత్సవం ఘనంగా నిర్వహణ







**హసన్ పర్తి, 2 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల, అసంపర్తి యందు పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత హోలీ ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ గారు మాట్లాడుతూ, సప్తవర్ణాల శోభతో అలరారే వసంతోత్సవ కేళి హోలీ పండుగ ఆనందాన్ని, ఉత్సాహాన్ని రేకెత్తించే ప్రత్యేక పండుగ అని తెలిపారు. ప్రకృతి రంగులలో మిళితమైన వసంత ఋతువును ఆహ్వానిస్తూ మనస్సు నిండుగా కనుల పండుగగా జరుపుకునే ఈ హోలీ పండుగ వయసుతో సంబంధం లేకుండా అందరినీ ఒకచోట చేర్చుతుందని పేర్కొన్నారు. అయితే నేటి కాలంలో అత్యంత విషపూరితమైన రసాయనాలతో కూడిన రంగులను ఉపయోగించడం వలన చర్మవ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, కంటి సమస్యలు, వెంట్రుకల రంగు మార్పు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల సహజంగా లభించే పసుపు, కుంకుమ, బుక్క గులాల్, చెట్ల పూలతో తయారు చేసిన రంగులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ సహజ రంగులు శరీరానికి హానికరం కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ హోలీ పండుగను విషపూరితంగా కాకుండా కాలుష్య రహితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సహజ రంగులతో హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకట్, ఈ. ప్రవీణ్, పి. వెంకటేశ్వర్లు, వై. అరుణ, జి. సంధ్య, సిహెచ్. సంధ్య, సిహెచ్. సుచిత్ర, ఎల్. సరిత, పి. మౌనిక, జి. దేవిక, సబిహా బేగం, ప్రవళిక, దేవిక, భవాని, సుధారాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ బీఐ యోనో యాప్ బ్లాక్ అయ్యింది అని మెసేజ్ లు వస్తే పొరపాటున కూడా ఆ ఫైల్ ఓపెన్ చేయకండి

**ఎస్బీఐ యోనో యాప్ బ్లాక్ అవుతుందంటూ నకిలీ ప్రచారం**
**ఆధార్ అప్‌డేట్ కోసం ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ చేయాలంటూ మెసేజ్‌లు**
**ఇది పూర్తిగా మోసమని తేల్చిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్**
**వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు పంచుకోవద్దని సూచన**




**(ఇండియా జై భీమ్ న్యూస్)**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) యోనో యాప్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఓ నకిలీ సందేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే మీ యోనో యాప్ బ్లాక్ అవుతుందని ఈ మెసేజ్‌లో హెచ్చరిస్తున్నారు. అయితే, ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇదొక మోసపూరిత సందేశమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి ఓ ఏపీకే (ఏపీకే) ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇన్‌స్టాల్ చేసుకోవాలని సైబర్ నేరగాళ్లు ఈ సందేశంలో కోరుతున్నారు. దీని ద్వారా వినియోగదారుల వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఒక రకమైన ఫిషింగ్ స్కామ్ అని అధికారులు హెచ్చరిస్తున్నారు. వినియోగదారులను భయపెట్టి, వారి నుంచి సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తాము ఎప్పుడూ కూడా ఈ-మెయిల్స్ లేదా ఎస్ఎంఎస్‌ల ద్వారా వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు అడగమని, అలాగే ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోమని కోరమని ఎస్బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. వినియోగదారులు ఇలాంటి మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. యోనో యాప్‌ను కేవలం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ వంటి అధికారిక మాధ్యమాల నుంచే డౌన్‌లోడ్ లేదా అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది. ఇలాంటి అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు అలాంటి మెసేజ్ వస్తే, దాన్ని తీవజూశీతీ.జూష్ట్రఱంష్ట్రఱఅస్త్రఏంఎఱ.ఔశీ.ఱఅ అనే ఈ-మెయిల్ ఐడీకి పంపి ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన మాజీ కూడ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్..



**(కెయూ జై భీమ్ న్యూస్)**

కెయూలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫైనల్ క్రికెట్ పోటీలలో మొదటి బహుమతి పొందిన ఎమ్ సి ఏ డిపార్ట్మెంట్ జట్టుకు రన్నర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ జట్టుకు వరంగల్ మాజీ కూడ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారి చేతుల మీదగా బహుమతులు ప్రైజ్ మని అందజేయడం జరిగింది. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ గారు మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి బాగా కష్టపడి చదివి ఉన్నంత తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలన్నారు విద్యార్థులకు క్రీడలతో పాటు చదువు కూడా చాలా ముఖ్యమని తెలిపారు భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు గ్రామీణ ప్రాంతంలో నుండి యూనివర్సిటీ స్థాయికి వచ్చిన ప్రతి విద్యార్థిని అభినందించారు విద్యార్థులందరు కాలంతో పాటే పరుగేత్తలని అన్నారు ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకారామని క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం ద్వారా విద్యార్థుల్లో స్నేహ భావం పెరుగుతుందనీ సుందర్ రాజ్ యాదవ్ గారు అన్నారు ఈకార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు అడ్డ రాజేష్ ప్రధాన కార్యదర్శి నర్సింహా ఉపాధ్యక్షులు చెట్టుపల్లి నందకిశోర్ బండారి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప భరత్ ఏభిఎస్ఎఫ్ నాయకులు వేణు ప్రణయ్ శ్రీను సురేష్ వెంకటేష్ రోజో క్రీడాకారులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే పోలీసుల ప్రధాన లక్ష్యం

**భూపాలపల్లి. జై భీమ్ న్యూస్**



భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 08 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**(వరంగల్ జై భీమ్ న్యూస్)**



పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు సిద్దయ్య, సాంబారెడ్డి కనకచంద్రం, సయ్యద్ చాంద్ పాషా,లింగారెడ్డి,రాజు ఆర్.ఎస్.ఐ మహమూద్, ఏ. ఆర్. ఏ. ఎస్. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్ళు రమేష్, రాములు వున్నారు. ఈ సందర్భంగా అదనపు సీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం: వరంగల్ సీపీ





**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు 91వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీసీపీలు, అదనపు డీసీపీ, ఏసీపీ, ఇతర పోలీస్ అధికారులు పూలతో నివాళులర్పించారు. ప్రజాసేవకు అంకితమైన మహా నాయకుడు శ్రీపాదరావుని వరంగల్ సీపీ పేర్కొన్నారు.

## కలెక్టరేట్‌లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి



**హన్మకొండ, 2 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్‌గా సేవలందించిన ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవలో చూపిన నిబద్ధత, శాసన వ్యవస్థ బలోపేతానికి చేసిన కృషిని అధికారులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## హోలీ సందర్భంగా వైన్ షాపులు, బార్లు మూసివేత

**ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి**

**సీపీ జి. సుధీర్ బాబు ఆదేశాలు**

**హైద్రాబాద్, 02 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**




హోలీ పండుగను పురస్కరించుకొని నగరంలో శాంతిభద్రతలు కట్టుదిట్టం చేస్తున్నట్లు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ తెలిపారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను ఆనందంగా జరుపుకునేలా సంబంధిత శాఖల అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని వైన్ షాపులు, కల్లు దుకాణాలు (టాడి షాప్స్), రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు 03-03-2026 (మంగళవారం) ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు పూర్తిగా మూసివేయబడతాయి. అయితే స్టార్ హోటళ్లలో మరియు రిజిస్టర్డ్ క్లబ్‌లలో ఉన్న బార్లకు ఈ ఆదేశాలు వర్తించవని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ ఎక్సైజ్ చట్టం -- 1968 ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆదేశాలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. హోలీ సందర్భంగా మద్యం సేవించి అల్లర్లు సృష్టించకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## నేరెళ్ళ శైలజకు డాక్టరేట్

**(కేయూ జై భీమ్ న్యూస్)**



01. కాకతీయ విశ్వవిద్యాలయ ఎకనామిక్స్ విభాగ పరిశోధక విద్యార్థిని నేరెళ్ళ శైలజ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ నేరెళ్ళ శైలజ “ యాన్ ఎకనామిక్ ఎనాలిసిస్ అఫ్ ఫుడ్ క్రాప్స్ అండ్ నాన్ ఫుడ్ క్రాప్స్ ఇన్ తెలంగాణా స్టేట్ -- ఎ స్టడీ ఇన్ నార్త్ తెలంగాణా (ఆన్ ఎకనామిక్ అనాలిసిస్ అఫ్ ఫుడ్ క్రాప్స్ అండ్ నాన్ ఫుడ్ క్రాప్స్ ఇన్ తెలంగాణ స్టేట్ -- ఏ స్టడీ ఇన్ నార్త్ తెలంగాణ )” అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.భాస్కర్ పర్యవేక్షణలో పూర్తీ చేసారు, తిరుములాపూర్ గ్రామం, కొడిమ్యాల మండలం, జగిత్యాల జిల్లా కు చెందినా డాక్టర్ నేరెళ్ళ శైలజ ను పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు. 02. “నేటి భారతీయ యువత ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందుండాలి” అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పేర్కొన్నారు. హనంకొండ జిల్లా స్థాయి “వికసిత్ భారత్ యువ పార్లమెంట్” పోటీలు కే యూ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (కో-ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో, మేర యువ భారత్ (మై భారత్ ) సహకారంతో, విశ్వవిద్యాలయ కామర్స్ కాలేజీ సెమినార్ హాల్లో సోమవారం (మార్చి 2) ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ యువతలో కనిపిస్తున్న చైతన్యం, ప్రజాస్వామ్య ప్రక్రియల పట్ల వారి అవగాహన ప్రశంసనీయమని తెలిపారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత వారిదేనని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది హాజరుకాగా, అందులో 68 మంది విద్యార్థులు పోటీల్లో విజయవంతం గా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జాతీయ అభివృద్ధి, ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత పాత్ర, దేశ నిర్మాణంలో చురుకైన భాగస్వామ్యం అవసరం వంటి కీలక అంశాలపై తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎం. ఇస్తారి మాట్లాడుతూ, భారత అభివృద్ధి సాధనలో యువత ఐక్యంగా కృషి చేయాలని, ఇలాంటి వేదికలను తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, సృజనాత్మక ఆలోచనలు పంచుకునేందుకు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. హనంకొండ జిల్లా మై భారత్ ఉప సంచాలకుడు సి ఛ్ . అన్వేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత చురుకైన భాగస్వామ్యానికి ఇది ఉత్తమ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. జ్యూరీ సభ్యులు మై భారత్ యువతకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచి జాతీయ అభివృద్ధికి తోడ్పడే చైతన్య వేదికగా రూపుదిద్దుకుందని అభిప్రాయపడ్డారు. కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఈసం నారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు విశ్వవిద్యాలయంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ బయోటెక్నాలజీ విద్యార్థిని జె. శ్రీజ “వికసిత భారత్ యువ కనెక్ట్” అనే అంశంపై యువ ఐకాన్‌గా పాల్గొని, భారత ప్రజాస్వామ్యానికి సంబంధించిన అంశాలను స్పష్టంగా వివరిస్తూ ఆకట్టుకునే ప్రసంగం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు యువ పౌరుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య బాధ్యతలు, పౌర భాగస్వామ్యంపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు కన్వీనర్లు డాక్టర్ డి. శైలజ, డాక్టర్. ఎం. సౌజన్యలు పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి ఘటనలో ఆయనతో పాటు మరో ముగ్గురికి కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. గత నెలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల అనంతరం క్యాతనపల్లిలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిబ్రవరి 18న మంత్రి వివేక్ కాన్వాయ్‌పై జరిగిన దాడి కేసులో బాల్క సుమన్ అరెస్టయ్యారు. ప్రస్తుతం బాల్క సుమన్ ఆదిలాబాద్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కోర్టు ఆయనకు రూ.25 వేల పూచీకత్తుతో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతి ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు హాజరు కావాలని ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ మంది విజయం సాధించారు. దీంతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక పలుమార్లు వాయిదాపడిన నేపథ్యంలో ఉద్రిక్తతలు తలెత్తాయి.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశం**

**ప్రజావాణి కార్యక్రమంలో 222 అర్జీలు స్వీకరణ**



**హన్మకొండ, 2 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసీల్దారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ కలెక్టర్, అదనపు కలెక్టర్లకు విన్నవించారు. అందిన అర్జీలను పరిశీలించిన కలెక్టర్ అక్కడికక్కడే సంబంధిత శాఖ అధికారులను పిలిచి, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని పలువురు తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో గృహనిర్మాణ, రెవెన్యూ, పౌరసరఫరాలు, విద్య, మున్సిపల్, జిల్లా పంచాయతీ, ఆర్ ఁ బి, మెప్మా తదితర శాఖలకు సంబంధించి మొత్తం 222 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పార్ట్ టైం బోధనా సిబ్బంది దరఖాస్తుల గడువు మార్చి 04 సాయంత్రం 5 గంటల వరకు పొడిగింపు

**కేయూ జై భీమ్ న్యూస్**




కాకతీయ విశ్వవిద్యాలయం 2025--2026 విద్యా సంవత్సరం మిగిలిన కాలానికి వివిధ విభాగాల్లో పార్ట్ టైం బోధనా సిబ్బంది నియామకాల కోసం గతంలో విడుదల చేసిన ప్రకటన ప్రకారం దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 28 ఫిబ్రవరి 2026గా నిర్ణయించబడింది. అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని, దరఖాస్తుల సమర్పణ గడువును మార్చి మార్చి 4, 2026 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాల్సిందిగా విశ్వవిద్యాలయం కోరింది. మరిన్ని వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం మరియు అవసరమైన డాక్యుమెంట్ల సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్ www.kakatiya.ac.inను సందర్శించవచ్చు. ఈ పొడిగింపు వల్ల ఎక్కువ మంది అర్హతగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం పెరిగిందని విద్యార్థులు, ఉద్యోగార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి

**లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ మాదిగలకు ఒక టికెట్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది. అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ వచ్చేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదే. బొచ్చు తిరుపతి మాదిగ. (ఎం స్ ఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**(కేయూ జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం ఇవ్వాలని , గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని (ఎం స్ ఫ్ )తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ అతిధి గృహం వద్ద (ఎం స్ ఫ్) కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్ లో రాజకీయ ప్రాతినిధ్య లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్ లో ఒసిలకు, బీసీలకు, ఎస్టీలకు అలాగే ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉందని అన్నారు .కానీ ప్రాతినిధ్యం లేని కులం మాదిగలు మాత్రమే అని అన్నారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి,బీసీ సామాజిక వర్గానికి ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. గతంలో (వైస్ రాజశేఖర్ రెడ్డి) నేతృత్వంలో మాదిగలకు ఏకకాలంలో రాజ్యసభలోను, లోక్ సభ లోను ప్రాతినిధ్యం ఉందని అన్నారు.




లోక్ సభలో మంద జగన్నాథం , సిరిసిల్ల రాజయ్య మరియు రాజ్యసభలో నంది ఎల్లయ్య మాదిగ సామాజిక వర్గం నుండి అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఏకకాలంలో టీడీపీలో తెలంగాణ నుండి ఇద్దరు మాదిగలు లోక్ సభ లో ఉన్నారు.అందులో ఒకరు మంద జగన్నాథం మరొకరు సుగుణ కుమారి.అదే సమయంలో టీడీపీ నుండి మరొకరు రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గం నుండి ఆకారపు సుదర్శన్ ఉన్నారు. కానీ రేవంత్ రెడ్డి కాలంలో మాదిగలు లోక్ సభలో, రాజ్యసభలోను ఒక్కరు కూడా లేకుండా పోయారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి , చంద్రబాబు నాయుడులతో పోల్చుకుంటే మాదిగలకు సరైన ప్రాతినిధ్యం, గుర్తింపు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి చాలా వెనుకబడి ఉన్నాడని స్పష్టం చేశారు. మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అనుకోవాలని మాదిగలకు గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమను చూపుతున్నాడని అన్నారు. మొన్న 5 శాసనమండలి స్థానాలు భర్తీ అయితే అందులో ఒకటి కూడా మాదిగలకు ఇవ్వలేదు అని అన్నారు. కనుక ఇప్పుడు చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ప్రస్తుతం భర్తీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించే విధంగా అధిష్టానాన్ని ఒప్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదనే ఉందని అన్నారు. రాజ్యసభలో రెడ్డిలకు ప్రాతినిధ్యం ఉన్న తర్వాత కూడా మళ్లీ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని చూడడం రెడ్ల పాలన నియంతృత్వానికి పరాకాష్టగా మారుతుందని అన్నారు. రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు న్యాయం జరిగే వరకు మంద కృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు అవసరమనుకుంటే (ఎం ర్ పి స్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమలో (ఎం స్ ఫ్ )కేయూ నేతలు భాషిపక తరుణ్ మాదిగ ఓదెలు మాదిగ, నాగార్జున్ మాదిగ అభిషేక్ మాదిగ భాస్కర్ మాదిగ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ పురుషుల టీం



**(కేయూ జై భీమ్ న్యూస్)**

మార్చి నెల 2 నుంచి 7 ల మధ్య, హర్యానా లోని కురుక్షేత్ర యూనివర్సిటీ లో జరుగు అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ (పురుషుల) టోర్నమెంట్ పోటిలకు టీం ను ఎంపిక చేసినట్టు, వీరిలో హనం కొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ నుంచి వి. వంశీ కృష్ణ, జనగామ ఎ.బి.వి.డిగ్రీ కాలేజీ నుంచి బి.నిఖిల్ గౌడ్,కే.శ్రీశాంత్ గౌడ్, వరంగల్ భారతి డిగ్రీ కాలేజీ నుంచి జే.దేవశ్రీ వల్లభ, హనంకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి ఎం.సంజయ్, పి.నవదీప్, వరంగల్ కిట్స్ కాలేజీ నుంచి పి.విన్నాల్, జి.అభిషేక్, హనంకొండ కాకతీయ డిగ్రీ కాలేజీ నుంచి జి.చంద్రశేఖర్ ఉనట్టు, వీరికి కచ్ కం మానేజర్ గా, ప్రభుత్వ బి.ఈడి. కాలేజీ పిజికల్ డైరెక్టర్ ఎన్. రమేష్ వ్యవహరిస్తారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్ (పురుషుల) పోటిలకు టీం



**(హన్మకొండ జై భీమ్ న్యూస్)**

మార్చి నెల 3 నుంచి 4 ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం లోని ఆంధ్ర యూనివర్సిటీ లో జరుగు అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్ (పురుషుల) పోటిలకు టీం ను ఎంపిక చేసినట్టు, వీరిలో విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నుంచి ఆర్.జగదీశ్, ఐ.రామ్ కిషోర్, హన్మకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పి.జి.కాలేజీ నుంచి నిహాల్ సింగ్ ఉనట్టు, వీరికి కోచ్ కం మేనేజర్ గా వాగ్దేవి డిగ్రీ అండ్ పి.జి.కాలేజీ వ్యాయమ అధ్యాపకులు పి.కిషన్ వ్యవహరిస్తారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# వైద్యాధికారులు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**డీఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య**





**హన్మకొండ, 02 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆయన కొండపర్తి మరియు అయినవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ సేవలు, మందుల పంపిణీ విధానం, వివిధ రికార్డులను పరిశీలించారు. మార్చి 31లోగా ఎన్సీడీ (నాన్ - కమ్యూనికేబుల్ డిసిసెస్) స్క్రీనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు పీహెచ్సీలలో టి.డి వ్యాక్సిన్, యాంటీ రేబిస్ వ్యాక్సిన్, ఆంటీ స్నేక్ వీనం తగిన మోతాదులో అందుబాటులో ఉన్నాయని గమనించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 డేస్ హెల్త్ మిషన్ కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అమలు చేస్తూ, నిర్ణీత తేదీల షెడ్యూల్ ప్రకారం ప్రజలను స్క్రీనింగ్ క్యాంపులకు ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైన పరీక్షలు సకాలంలో నిర్వహించాలని చెప్పారు. హెచ్‌పివి వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన వెంటనే 14 సంవత్సరాల బాలికలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అయినవోలు పీహెచ్సీలో 24/7 మాతా-శిశు సేవలు సమర్థవంతంగా అందించాలని, ఆసుపత్రులకు వచ్చే రోగులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ శ్యాం ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియా మిత్రులకు హోలీ పండుగ ఆహ్వానం

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్**

**భూపాలపల్లి. జై భీమ్ న్యూస్**




భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో రేపు మంగళవారం రోజున నిర్వహించబడనున్న హోలీ పండుగ వేడుకలకు మీడియా మిత్రులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. సంప్రదాయ పద్ధతుల్లో, సహజ రంగులతో స్నేహభావ వాతావరణంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని కవర్ చేసి ప్రజలకు అందించవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు. శాంతి, సామరస్య సందేశం ప్రజల్లో విస్తరించేందుకు మీడియా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, 02 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ మరియు నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, హౌసింగ్ పీడీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, దరఖాస్తుదారుల సమక్షంలో సంబంధిత శాఖ అధికారులతో చర్చించారు. ప్రజలు సమర్పించిన వినతులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా సమయపాలనతో పని చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొత్తం 163 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 67, జీడబ్ల్యూఎంసీ కి సంబంధించినవి 38, మిగతా శాఖలకు చెందినవి 58 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చినందున వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరిత పరిష్కారం కల్పించాలని ఆదేశించారు. వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తుల్లో ముఖ్యంగా రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, పోలీస్ శాఖలకు సంబంధించినవి అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీసీఓ నీరజ, డీబీసీడీఓ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండలో మహా ఆధ్యాత్మిక వేడుక

**500 హోమగుండాలతో దేశ శాంతి హోమం, వారాహి అమ్మవారి కృపా ప్రసాదం**

**హన్మకొండ, 02 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



భక్తి భావనలతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణంలో హనుమకొండలో మహా శాంతి హోమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కుటుంబ క్షేమం, దేశ శాంతి, లోక మంగళం కోసం మార్చి 8, 2026 ఆదివారం ఉదయం 9 గంటలకు కాకతీయ కాలనీలోని హోమ ఫలం ఫంక్షన్ హాల్ గ్రౌండ్‌లో ఈ మహా యజ్ఞం భక్తుల సమక్షంలో వైభవంగా జరగనుంది. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు, వారాహి అమ్మ అనుగ్రహంతో 500 హోమగుండాలతో విశిష్టంగా ఈ మహా శాంతి హోమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అగ్నికుండాల్లో ఆహుతులు సమర్పిస్తూ దేశం శాంతి, ప్రజల సౌఖ్యం, కుటుంబాల అభ్యుదయం కోసం ప్రార్థనలు చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, అర్చనలు నిర్వహించబడతాయి. మేళతాళాలు, నాదస్వరాల నినాదాలతో భక్తి తరంగాలు విరిసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించాలని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువుల ఆశీర్వచనాలు, ప్రవచనాలు కూడా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గురుపూజలు, జపాలు, హవనాలు, రుద్రాక్షలు, కుంకుమ, గాజులు వంటి పవిత్ర ప్రసాదాల పంపిణీ చేయనున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై దేవి కటాక్షాన్ని పొందాలని కోరుతున్నారు. అలాగే “మా భూలోక వారాహి” అనే భక్తి గీతాన్ని ఈ కార్యక్రమంలో విడుదల చేయనున్నారు. ఆధ్యాత్మిక భావజాలాన్ని ప్రతిబింబించే ఈ గీతం భక్తుల హృదయాలను హత్తుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. కాశీలోని అవహాన అఖారా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహా కార్యక్రమానికి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారని అంచనా. భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందించి హోమంలో భాగస్వాములు కావచ్చని నిర్వాహకులు వెల్లడించారు. భక్తి, శ్రద్ధ, విశ్వాసాల సమ్మేళనంగా జరగనున్న ఈ మహా శాంతి హోమం హనుమకొండ ఆధ్యాత్మిక చరిత్రలో ఒక విశిష్ట ఘట్టంగా నిలవనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. భక్తులందరూ హాజరై ఈ దివ్య మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**(వరంగల్, జై భీమ్ న్యూస్)**

సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వీధి విక్రయదారుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, 02 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ తో కలసి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ప్రధాన మంత్రి స్వనిధి పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి సాగిస్తున్న వీధి విక్రయదారులకు ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.10,000, రెండవ విడతగా రూ.20,000, మూడవ విడతగా రూ.50,000 రుణాలు మంజూరు నేపథ్యంలో మున్సిపాలిటీ వారీగా రుణాల పంపిణీ, తిరిగి చెల్లింపుల పురోగతి, కొత్త అర్హుల గుర్తింపు, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం తదితర అంశాలపై జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. వీధి విక్రయదారుల ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం మరింత ఉపయోగకరంగా మారేలా అన్ని మున్సిపాలిటీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రుణాల పంపిణీతో పాటు సకాలంలో తిరిగి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి వీధి విక్రయదారునికి పథకం లబ్ధి చేకూరేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు, జిల్లా లీడ్ బ్యాంకు ప్రతినిధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.





## సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా హోళీ వేడుకలు జరుపుకోండి

జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



**మహబూబాబాద్. జై భీమ్ న్యూస్**

హోలీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. పండుగ వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇతరుల అభిమతానికి విరుద్ధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు మరియు ప్రజా ప్రదేశాలలో ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదని తెలిపారు. హోలీ పండుగ చందా పేరుతో రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పండుగ రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లరాదని, తల్లిదండ్రులు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా ప్రజలందరూ శాంతి, సౌహార్ద్ర వాతావరణంలో, పరస్పర గౌరవంతో హోలీ పండుగను సురక్షితంగా జరుపుకొని పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కోరారు.

## అర్జునగుట్టలో గుడుంబా తయారీపై కోటపల్లి పోలీసుల దాడి

35 లీటర్ల గుడుంబా స్వాధీనం



**రామగుండం, 02 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టేందుకు కోటపల్లి పోలీసులు చేపట్టిన ప్రత్యేక దాడిలో అర్జునగుట్ట గ్రామంలో 35 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. కోటపల్లి ఎస్సై రాజశేఖర్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం అర్జునగుట్ట గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో 35 లీటర్ల గుడుంబా స్వాధీనం చేయడంతో పాటు, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. తయారీకి వినియోగిస్తున్న సామగ్రిని కూడా సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆకుదారి అనిల్ (20) వద్ద నుంచి 10 లీటర్లు, అట్టేలా మల్లయ్య (62) వద్ద నుంచి 15 లీటర్లు, ఆకుదారి సదువలి (40) వద్ద నుంచి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముగ్గురిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు, టీజీఎస్పీ కానిస్టేబుళ్లు మల్లేష్, సాయికృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

## ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర ఏర్పాట్లు వేగవంతం

ఉత్సవ కమిటీ నియామకం

**హసన్ పర్తి, 02 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ మండలంలోని ఎర్రగట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న వార్షిక జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. జాతర ఏర్పాట్లను సమన్వయంతో నిర్వహించడానికి ప్రత్యేక ఉత్సవ కమిటీని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా కమిటీని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులతో పాటు వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులను కమిటీలో సభ్యులుగా చేర్చారు. ఉత్సవాల నిర్వహణలో మార్క్ రాజు, లోక శ్రీనివాస్, చింతల రమేష్, చాగంటి నరసింహం, సంచాల సుధీర్, గుండె సందీప్, పెదపల్లి శ్రీధర్ తదితరులను సభ్యులుగా నియమించారు. ఈ నెల 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు జాతర ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయడం, తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే అత్యవసర సేవల కోసం అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట తాత్కాలిక వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర సమయంలో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా క్యూలైన్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు పరస్పర సహకారంతో పనిచేయాలని, ప్రజల సహకారం కూడా అవసరమని జిల్లా అధికారులు కోరారు. భక్తులు నియమ నిబంధనలు పాటిస్తూ జాతరలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మహా శాంతి హోమానికి ఏసీపీ నర్సింహరావు, ఇనుగాల రాకేష్ రెడ్డిలకు ఆహ్వానం





**హన్మకొండ, 02 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలో మార్చి 8, 2026 ఆదివారం ఉదయం 9 గంటలకు కాకతీయ కాలనీలోని హోమ ఫలం ఫంక్షన్ హాల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మహా శాంతి హోమ కార్యక్రమానికి హనుమకొండ ఏసీపీ నర్సింహరావు, ప్రముఖ సామాజిక సేవకుడు ఇనుగాల రాకేష్ రెడ్డిలను నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. దేశ శాంతి, కుటుంబ క్షేమం, లోక మంగళం లక్ష్యంగా ఈ మహా యజ్ఞాన్ని వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు, వారాహి అమ్మవారి అనుగ్రహంతో 500 హోమగుండాలతో ఈ మహా శాంతి హోమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అగ్నికుండాల్లో ఆహుతులు సమర్పిస్తూ దేశ శాంతి, ప్రజల సౌఖ్యం, కుటుంబాల అభ్యుదయం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా వారాహి అమ్మవారికి విశేష పూజలు, అలంకరణలు, అర్చనలు నిర్వహించనున్నారు. మేళతాళాలు, నాదస్వరాల నినాదాలతో భక్తి వాతావరణం నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువుల ఆశీర్వచనాలు, ప్రవచనాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అదనంగా "మా భూలోక వారాహి" అనే భక్తి గీతాన్ని ఈ సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురుపూజలు, జపాలు, హవనాలు నిర్వహించి రుద్రాక్షలు, కుంకుమ, గాజులు వంటి పవిత్ర ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఇనుగాల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో శాంతి, ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి మహా యజ్ఞాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో కుటుంబ విలువలు, సంస్కృతి పరిరక్షణకు ధార్మిక కార్యక్రమాలు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. 500 హోమగుండాలతో నిర్వహించనున్న ఈ మహా శాంతి హోమం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. తాను కూడా ఈ మహా కార్యక్రమంలో పాల్గొని దేవి కటాక్షం పొందుతానని తెలిపారు. నిర్వాహకులు చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై ఈ దివ్య మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాశీలోని అవహాన అఖారా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహా శాంతి హోమానికి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తి, శ్రద్ధ, విశ్వాసాల సమ్మేళనంగా జరగనున్న ఈ మహా శాంతి హోమం హనుమకొండ ఆధ్యాత్మిక చరిత్రలో ఒక విశిష్ట ఘట్టంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వారికి ఇష్టం లేకపోతే రంగులు చల్లొద్దు: సజ్జనార్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లో హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ హెచ్చరించారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. పండుగ నేపథ్యంలో నగరంలో పలు ఆంక్షలు విధించారు. ఎవరికైనా ఇష్టం లేకపోతే, లేని వారిపై బలవంతంగా రంగులు చల్లడం, పాదచారులు, వాహనాలపై రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం నిషేధమని స్పష్టం చేశారు.

## రూ. 600ల కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి హైడ్రా రక్షణ

గంధంగూడలో 6.30 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న హైడ్రా

ఐటీ కారిడార్ సమీపంలో రూ.600 కోట్ల విలువైన భూమి రక్షణ

జలమండలికి కేటాయించిన స్థలంలో షెడ్ల తొలగింపు

ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసిన అధికారులు

సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం గతంలోనే స్థల కేటాయింపు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పడిన హైడ్రా మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. ఐటీ కారిడార్‌కు ఆనుకుని ఉన్న గంధంగూడ ప్రాంతంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించింది. సుమారు రూ.600 కోట్ల విలువ చేసే 6.30 ఎకరాల స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం గంధంగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 86/పి లో ఉన్న 6.30 ఎకరాల ప్రభుత్వ భూమిని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం గతంలోనే జలమండలికి కేటాయించింది. అయితే, ఈ విలువైన స్థలంపై కన్నేసిన కొందరు అక్రమార్కులు రకరకాల పేర్లతో ఆక్రమణలకు పాల్పడుతూ వచ్చారు. అంతేకాకుండా, ఆ స్థలంలో అనధికారికంగా షెడ్లను కూడా నిర్మించి కబ్జా చేశారు. ఈ విషయంపై జలమండలి అధికారుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పక్కాగా సర్వే నిర్వహించింది. ఇది ప్రభుత్వ భూమేనని నిర్ధారించుకున్న అనంతరం, అక్కడ వెలసిన అక్రమ నిర్మాణాలను, షెడ్లను అధికారులు కూల్చివేశారు. ఆక్రమణలన్నీ తొలగించిన తర్వాత మొత్తం 6.30 ఎకరాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో ఆక్రమణలకు తావులేకుండా ఇది ప్రభుత్వ స్థలం అని స్పష్టం చేస్తూ హైడ్రా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది.

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం

కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్

గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారన్న బండి సంజయ్

తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరిక

మూటల కోసమే రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని విమర్శ

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం పేదల ఇళ్లను కూల్చివేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ సాకుతో సామాన్యుల ఇళ్లను కూలిస్తే, తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే సాకుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేయడం గాంధీ సిద్ధాంతాలకే విరుద్ధమని మండిపడ్డారు. గతంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీల కూల్చివేత విషయంలో విద్యార్థుల పరీక్షలను సాకుగా చూపిన ప్రభుత్వం... ఇప్పుడు ఖమ్మంలో కూల్చివేతలు చేస్తున్నప్పుడు ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఒవైసీని ప్రసన్నం చేసుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని బండి సంజయ్ ఆరోపించారు. హిందువులను జైల్లో వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, దీనికి ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు బయట తిరగలేరని, ఇప్పటికే ఆ పార్టీలో అంతర్యుద్ధం మొదలైందని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ... ఆయన కేవలం 'మూటల' కోసమే రాష్ట్రానికి వచ్చారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలేసి, ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని, అవసరమైతే బుల్డోజర్లతోనే సమాధానం చెబుతామని బండి సంజయ్ అన్నారు.

# కందిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



మన రోజువారీ ఆహారంలో కందిపప్పు ముఖ్యమైన భాగం. కానీ ఇటీవల కల్తీ సమస్య పెరుగుతోంది. కేసరి పప్పు అనే విషపూరిత పదార్థాన్ని దీనిలో కలుపుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అంటున్నారు. మన ఆహారంలో ప్రోటీన్ ప్రధానమైన మూలకం. దానిని అందించేవాటిలో పప్పులు ముఖ్యమైనవి. అందులోను కందిపప్పు మన భారతీయ ఆహారంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ముఖ్యంగా సాంబార్, పప్పు కూరలు తయారీలో కందిపప్పును విరివిగా ఉపయోగిస్తారు. కానీ ప్రస్తుతం దీనిలో కల్తీ ఎక్కువవుతోందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. కేసరి పప్పు అనే రసాయనాలతో కలిపిన విషపూరిత పప్పును కల్తీ చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని, దీని వల్ల తీవ్రమైన నరాల సమస్యలు, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తాయని సూచిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో మార్కెట్లో లభిస్తున్న కందిపప్పులో కేసరి పప్పును కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ కేసరి పప్పు అసలు తినదగినది కాదు. ఇది కలుపు మొక్కల ద్వారా పెరిగే విషపూరిత పదార్థం. దీన్ని తినడం వల్ల ముఖ్యంగా నరాల వ్యవస్థ దెబ్బతింటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఎక్కువగా తింటే కాళ్లు, చేతులు నెమ్మదిగా పని చేయకపోవడం, నడవలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి. దీన్ని లాథిరిజం అని అంటారు. దీని ప్రభావం శాశ్వతంగా ఉండే ప్రమాదం ఉంది. అంతేకాకుండా వ్యాపారులు ఈ కల్తీని గుర్తించకుండా ఉండేందుకు టార్ట్రాజిన్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. ఇది ఒక రకమైన ఆహార రంగు పదార్థం. దీని వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ప్రభావం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. కేసరి పప్పు కందిపప్పును పోలి ఉంటుంది. అయితే దీని ఆకారం కొద్దిగా చతురస్రాకారంలో ఉంటుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ధరలో లభించే ఈ పప్పును అసలు కందిపప్పులో కలిపి అమ్ముతున్నారు. దీని వల్ల సామాన్య వినియోగదారులకు అసలు పప్పు, కల్తీ పప్పు మధ్య తేడా గుర్తించడం కష్టం అవుతోంది. ఇంట్లోనే ఈ పప్పులో కల్తీ ఉందో లేదో సులభంగా పరీక్షించుకోవచ్చు. దాని కోసం 10 గ్రాముల పప్పులో 25 మి.లీ నీరు పోసి, 5 మి.లీ హైడ్రోక్లోరిక్ ఆమ్లం వేసి చిన్న మంటపై వేడి చేయాలి. ఈ ప్రక్రియలో నీటి రంగు మారితే ఆ పప్పులో కల్తీ ఉందని అర్థం. అదనంగా సహజమైన కందిపప్పు నునుపుగా, గుండ్రంగా ఉంటుంది. అయితే కల్తీ కేసరి పప్పు త్రికోణాకారంలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజు మనం తినే ఆహార పదార్థాలు మానవ ఆరోగ్యానికి ముప్పు కలిగించకూడదు. కాబట్టి నాణ్యమైన పప్పును మాత్రమే కొనుగోలు చేయాలి. గుర్తింపు పొందిన బ్రాండ్లను ఉపయోగించడం ఉత్తమం. మార్కెట్లో తక్కువ ధరకు లభించే నాణ్యత లేని పప్పులను కొనడం మానుకోవాలి.

# పుచ్చకాయలోని తెల్లని భాగం పొరబాటున ఎప్పుడైనా తినేశారా?

చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. వేసవిలో ప్రకృతి ప్రసాధించిన అద్భుత వరం పుచ్చకాయ. పండ్ల రారాజు మామిడి, లిచీ, పుచ్చకాయ వంటి అన్ని రకాల పండ్లు ఈ కాలంలో అధికంగా వస్తాయి. ముఖ్యంగా వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించడంలో పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదు. అయితే మనలో చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. ఇందులో సిట్రుల్లైన్ అనే ఒక రకమైన అనావశ్యక అమైనో ఆమ్లం ఉంటుంది. పుచ్చకాయలోని తెల్లని భాగం తినడం వల్ల శరీరంలో దీని స్థాయి పెరుగుతుంది. సిట్రులిన్ మన రక్త నాళాలను విస్తరిస్తుంది. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం సిట్రుల్లైన్ కండరాలకు ఆక్సిజన్ అందిస్తుంది. ఫలితంగా పనితీరు పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్‌టెన్షన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. పుచ్చకాయలోని తెలుపు, ఇతర భాగాలు పెద్దలలో అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయనే సంగతి తెలిసిన విషయమే. ఫైబర్ ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.



# డయబెటిస్‌తో బాధపడుతున్నారా?



డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఈ రోజుల్లో హై బ్లడ్ షుగర్ లేదా డయాబెటిస్ సమస్య చాలా మంది వ్యక్తులలో సాధారణంగా కనిపిస్తోంది. ఈ వ్యాధికి పూర్తి స్థాయి నివారణ లేనప్పటికీ దీనిని నియంత్రణలో ఉంచడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి ప్రజలు అనేక రకాల ఇంటి చిట్కాలను పాటిస్తారు. మందులను ఉపయోగిస్తారు. అయితే, ఉల్లిపాయలు తినడం కూడా డయాబెటిస్ రోగులకు చాలా మేలు చేస్తుందని తెలుసుకోవడం ఆసక్తికరం. ఉల్లిపాయల్లో ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలను వంటలో వేసుకుని తినవచ్చు. కానీ పచ్చి ఉల్లిపాయలు తినడం ఇంకా ఎక్కువ ప్రయోజనకరం. ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ గుణం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని తినడం వల్ల శరీరం గ్లూకోజ్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచవచ్చు. ఉల్లిపాయల గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మంచివి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచవు. అందుకే పచ్చి ఉల్లిపాయలను నిరభ్యంతరంగా తినవచ్చు. డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఉల్లిపాయల్లోని సల్ఫర్ సమ్మేళనాలు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, బరువు తగ్గడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ రోగులకు బరువును నియంత్రణలో ఉంచడం చాలా ముఖ్యం. ఉల్లిపాయలను కూరల్లో కలిపి తినవచ్చు లేదా సలాడ్‌గా కూడా సేవించవచ్చు. డయాబెటిస్ రోగులకు ఉల్లిపాయలు ఒక సహజమైన, సులభమైన ఆహార ఎంపిక. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంతో పాటు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని డైట్‌లో చేర్చే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్‌తో ఇబ్బంది పడేవారు వైద్యులను సంప్రదించాలి.

## ఈ పండ్లు తింటే జీవితంలో గుండె జబ్బులు రావ్..



నేటి కాలంలో ఆరోగ్యంగా ఉండటం పెను సవాలే. మారిన జీవన శైలి, అనారోగ్యకరమైన ఆహారం ఆరోగ్య సమస్యలను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరినీ హడలెత్తిస్తున్న ప్రధాన సమస్య గుండె సమస్యలు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దీని బారీన పడుతున్నారు. నేటి కాలంలో గుండె జబ్బులు పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది యువకులు, చిన్న పిల్లలు గుండెపోటుతో మృతి చెందారు. దీనికంతటికీ కారణం మనం తినే ఆహారాలు, మన తప్పుడు దిన చర్యలే కారణం అంటున్నారు నిపుణులు. అందువల్ల, గుండె జబ్బులను ఎలా నివారించాలో నిపుణులు కొన్ని సలహాలు ఇస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదం చేసే 5 రకాల పండ్లు ఇవే. బ్లూబెర్రీస్‌లో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. రక్తపోటును తగ్గిస్తుంది. యాపిల్స్ ఫైబర్ కు మంచి మూలం. గుండెకు మేలు చేసే ఆమ్లాలు ఇందులో అధికంగా ఉంటాయి. పెక్టిన్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సక్రమంగా ఉంచుతుంది. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దానిమ్మ గుండె ఆరోగ్యానికి మేలు చేసే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. దీన్ని తినడం రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె సామర్థ్యం పెరుగుతుంది. రక్తపోటు, పిత్త సమతుల్యతను కాపాడుకోవడం సాధ్యమవుతుంది.అవకాడోలు గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి. ఇందులో పొటాషియం, విటమిన్ కె అధికంగా ఉంటాయి. ఇందులో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడో జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

## ఈ సమస్యలు ఉన్నవారు ఖర్జూర పండ్లు తినకూడదు..!



ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు తొలగిపోతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. నిపుణుల ప్రకారం.. సరైన మోతాదులో సరైన విధానంలో ఈ డ్రై ఫ్రూట్‌ను ఆహార ప్రణాళికలో చేర్చుకుంటే మొత్తం ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. అయితే, ఖర్జూరం తినడం వల్ల కొందరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం కూడా పడవచ్చు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ఈ వారు ఖర్జూరాన్ని ఆహారంలో తీసుకోకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. అలాగే, అధిక మోతాదులో ఖర్జూరం తీసుకోవడం వల్ల మీ బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఊబకాయం నుండి విముక్తి పొందాలనుకుంటే ఖర్జూరం తినడం మానుకోవడం మంచిది. డయేరియా సమస్యతో బాధపడుతున్న రోగులు కూడా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకుండా ఉండాలి. ఖర్జూరంలో ఉండే కొన్ని పదార్థాలు డయేరియా సమస్యను మరింత పెంచే పని చేస్తాయి. అంతేకాకుండా అధిక మోతాదులో ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం సమస్య కూడా పెరగవచ్చు. గర్భం దాల్చిన సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు కూడా ఎక్కువగా ఖర్జూరం తినకూడదు. వైద్యుడి సలహా లేకుండా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకపోవడమే మంచిది. అంతేకాకుండా ఖర్జూరం తినడం వల్ల అలర్జీ ఉంటే ఈ డ్రై ఫ్రూట్‌ను మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే కొన్ని పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. దీన్ని సమతుల్యంగా తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరంగా చూద్దాం!

## రాత్రి భోజనంలో అన్నం తింటున్నారా?



దాదాపు ప్రతి ఇంటిలోనూ అన్నం ప్రధాన ఆహారం. చాలా మంది మధ్యాహ్నం, రాత్రి భోజనానికి అన్నం తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రిపూట అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదా? అనే సందేహం పలువురికి ఉంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బియ్యం మన శరీరానికి శక్తిని, అవసరమైన పోషకాలను అందిస్తున్నప్పటికీ రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. బియ్యంలో సాధారణంగా కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అయితే రాత్రిపూట మన శారీరక శ్రమ చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు పేరుకుపోతాయి. అంతేకాకుండా నిద్రలో శరీర జీవక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అదనపు కేలరీలను బర్న్ చేయడం కష్టమవుతుంది. ఇది కాలక్రమేణా బరువు పెరగడానికి దారితీస్తుంది. తెల్ల బియ్యం అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి రాత్రి భోజనంలో అన్నం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. కాలక్రమేణా ఇది టైప్ 2 డయాబెటిస్, ఇతర జీవక్రియ రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, మంచి ఆహారాన్ని ఎంచుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి మంచి మార్గం. చాలా మందికి రాత్రి భోజనంలో అన్నం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా బియ్యంలోని కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో జీర్ణక్రియ సరిగా లేని వారికి, రాత్రి భోజనానికి అన్నం తినడం వల్ల ఆమ్లత్వం, ఆపాన వాయువు ఏర్పడతాయి. ఇది మీ నిద్రను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. బియ్యంలో నిద్రను ప్రోత్సహించే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉండటం వల్ల ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రాత్రిపూట క్రమం తప్పకుండా అన్నం తినడం వల్ల పొట్ట దగ్గర కొవ్వు పెరుగుతుంది. తెల్ల బియ్యంలో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో ఫైబర్ తక్కువగా ఉంటుంది. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల బొడ్డు చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. బియ్యం బదులుగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవచ్చు. రాత్రిపూట రోటీ లేదా చపాతీ, రాగి, కూరగాయల సూప్ వంటి ఆహారాలు తినడానికి ప్రయత్నించాలి.



## మీ ఇంటికి వచ్చి మీ అమ్మానాన్నను కలిసి మీ దుర్మార్గాలను ఎండగడతా: రేణుదేశాయ్ ఆగ్రహం

తన గురించి సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ చేసే ప్రతి ఒక్కరిని గుర్తించి, వారి ఇంటికి వెళ్లి మరీ వాళ్ల అమ్మానాన్నల ముందు నిలబెడతానని ప్రముఖ సినీ నటి రేణుదేశాయ్ అన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసుకుని నిత్యం అసభ్యపదజాలంతో ద్వేషించే వారు పెరిగిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు తన ఇన్‌స్టా వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. తాను విడాకులు తీసుకున్న దగ్గరి నుంచి కొంతమంది వివిధ రకాల కామెంట్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత జీవితం, తీసుకున్న భరణం, మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీ ఇలా దేనిని వదిలిపెట్టకుండా కామెంట్లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెలలో వీధికుక్కల అంశంపై తాను హైదరాబాద్?లో మీడియా సమావేశం నిర్వహించానని గుర్తు చేశారు. ఓ ఎన్జీవో బృందం బలవంతంగా ఈ ప్రెస్ మీట్‌కు రప్పించిందని, ఆరోజు కూడా తాను పది చెడ్డ కుక్కల కోసం 90 మంచి కుక్కలను చంపడమేమిటని మాత్రమే ప్రశ్నించానని అన్నారు. దీంతో తనపై అసభ్యపదజాలంతో విరుచుకుపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ ఇష్టారీతిన మాట్లాడారని అన్నారు. మీవాళ్లు మిమ్మల్ని ఇదే సంస్కారంతో పెంచారా అని ప్రశ్నించారు. మీరు చేసే పని మీ అమ్మానాన్నకు, అక్కాచెల్లెళ్లకు చూపించాలన్నారు. వీధి కుక్కల సంరక్షణ కోసం నేను ఎన్జీవోను పెట్టాను తప్ప మనుషుల కోసం కాదని గుర్తించాలని రేణూదేశాయ్ అన్నారు. కాబట్టి తనను తిట్టడానికి ఎవరికీ హక్కు లేదని అన్నారు. మరో ఘటనలో చిన్నపిల్ల చనిపోతే తన మాటలను ఎడిట్ చేసి ఆ ఘటనకు అటాచ్ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. మీలాంటి వారిని వెతుక్కుంటూ వచ్చి మీ అమ్మానాన్న వద్ద మీ దుర్మార్గాలను ఎండగడతానని హెచ్చరించారు. దిగజారిన వాళ్లు మాత్రమే మరో వ్యక్తిపై దారుణమైన కామెంట్లు చేస్తారని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యపదజాలం ఉపయోగించకూడదని రేణుదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

## సూర్య-వెంకీ అట్లూరి చిత్రానికి టైటిల్ ఖరారు..

**ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్**
**మూవీ టైటిల్‌గా 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. ఫస్ట్ లుక్ విడుదల**
**చిన్నారిని ఎత్తుకున్న సూర్య.. ఆకట్టుకుంటున్న ఎమోషనల్ లుక్**
**హీరోయిన్‌గా 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు**
**ఈ ఏడాది జులైలో సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు**



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్ వచ్చేసింది. సూర్య 46వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో సూర్య కళ్లద్దాలు ధరించి, ఓ చిన్నారిని ఎత్తుకుని ఎంతో ప్రేమగా కనిపిస్తున్నారు. బాధ్యతాయుతమైన తండ్రి పాత్రలో ఆయన లుక్ పరిపక్వంగా, భావోద్వేగభరితంగా ఉంది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎమోషనల్ టచ్‌తో ఉన్న ఈ పోస్టర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ లుక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ మూవీలో 'ప్రేమలు' చిత్రంతో పాప్యులర్ అయిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే, ఈ ప్రాజెక్ట్‌లో రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్, భవాని శ్రే వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కుటుంబ నేపథ్యం, బలమైన భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 'లక్కీ భాస్కర్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ సినిమాపై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని జులైలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



## "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు" పూజా హెగ్డే ఆసక్తికర పోస్ట్

ప్రముఖ సినీ తార పూజా హెగ్డే సోషల్ మీడియా వేదికగా తన తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక ఆసక్తికరమైన 'త్రోబ్యాక్' ఫోటోను పంచుకున్నారు. అందులో పూజా తల్లిదండ్రులు ఒకే గ్లాసులో నుంచి రెండు స్ట్రాలతో జ్యూస్ తాగుతుండగా, చిన్నారి పూజా కూడా స్టైల్‌గా అలాగే తాగుతూ కనిపించారు. ఈ ఫోటోను షేర్ చేస్తూ.. "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు (పిల్లలకు తల్లిదండ్రుల పోలికలే వస్తాయి)" అనే అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇచ్చారు. "హ్యాపీ యానివర్సరీ మామ్ అండ్ డాడ్.. లవ్ యూ ఆల్" అంటూ రెడ్ హార్ట్ ఎమోజీని జతచేశారు. కాగా, పూజా తండ్రి మంజునాథ్ హెగ్డే క్రిమినల్ లాయర్ కాగా, తల్లి లతా హెగ్డే ఇమ్యూనాలజిస్ట్ మరియు వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. ఆమె సోదరుడు రిషబ్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. ఇక తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకునే పూజా.. తాను తిరిగి షూటింగ్ మోడ్‌లోకి వచ్చినట్లు తెలిపారు. వెకేషన్ ముగించుకుని తిరిగొచ్చిన ఆమె, వ్యానిటీ వ్యాన్ నుంచి మిర్రర్ సెల్ఫీని పోస్ట్ చేస్తూ "బ్యాక్ హోమ్ అండ్ బ్యాక్ టు షూట్" అని పేర్కొన్నారు. అయితే ఏ సినిమా షూటింగ్ అనేది మాత్రం వెల్లడించలేదు. సినిమాల విషయానికి వస్తే.. పూజా హెగ్డే దళపతి విజయ్ సరసన 'జన నాయగన్' చిత్రంలో నటించారు. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం విజయ్ చివరి సినిమాగా భావిస్తున్నారు. అలాగే బాలీవుడ్ దర్శకుడు డేవిడ్ ధావన్ రూపొందిస్తున్న రొమాంటిక్ కామెడీ 'హై జవాని తో ఇష్క్ హోనా హై' చిత్రంలో వరుణ్ ధావన్ సరసన నటిస్తున్నారు. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్, మౌని రాయ్, శ్రీలీల వంటి భారీ తారాగణం నటిస్తోంది.